


Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

మంగళవారం, 08 అక్టోబర్ 2024

పేజీలు: 05


## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

సదాశివనగర్, అక్టోబర్ 7, సూర్య మేజర్ న్యూస్




కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కాటిపల్లి జైపాల్ రెడ్డి, మాజీ సదాశినగర్ మండల అధ్యక్షులు కాత్మండి సంతోష్ పాటిల్, తాడ్వాయి మండల మాజీ అధ్యక్షులు ఆకిటి స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి.

### జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 07

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని అర్జీదారుల నుండి పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. అర్జీదారుని సమస్యను పరిశీలించి సంబంధిత శాఖ అధికారి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆయా అర్జీదారునికి తన దరఖాస్తు పై తీసుకున్న చర్యల గురించి సమాచారం అందించాలని అధికారులకు దిశా నిర్దేశం చేసారు. సోమవారం రోజున 82 దరఖాస్తులు రావడం జరిగిందని అధికారులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివ ృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గుర్తుతెలియని మృతదేహం లభ్యం.

ఎడపల్లి అక్టోబర్ 7, సూర్య మేజర్ న్యూస్

ఎడపల్లి మండలం తానాకాలన్ గ్రామంలో గుర్తుతెలియని ఓ మ ృతదేహం లభమైనట్లు ఎడపల్లి ఎస్సై వంశీక ృష? రెడ్డి సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కుర్నాపల్లి దర్గా పరిసర ప్రాంతాలలో తిరుగుతూ, భిక్షాటన చేసన్తా కనిపించినట్లుగా కుర్నాపల్లి గ్రామస్తులు తెలిపారు. మృతదేహాన్ని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే ఎడపల్లి పోలీస్ స్టేషన్కు వచ్చి సమాచారం అందించవలసింది గా ఎస్సై వంశీ కృషా?రెడ్డి తెలిపారు.



# పోలీస్ శాఖ పై చిన్న చూపు ఏలా....




మోర్తాడ్, అక్టోబర్ 7 సూర్య మేజర్ న్యూస్ : ప్రజల హక్కులను కాపాడుతూ, ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చిన వెంటనే స్పందించి ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషిచేసేదే పోలీస్ శాఖ. మనకు ఏ కష్టం నష్టం వచ్చినప్పుడు గుర్తుకు వచ్చేది పోలీసులే. సత్వర న్యాయం కోసం తొలుత తొక్కే గడప పోలీస్ స్టేషన్. ఇంతటి మహోన్నతమైన పోలీస్ శాఖ పై రాజకీయ నాయకులతో పాటు చోట మోట నాయకులకు పోలీస్ శాఖ అంటేనే ఎందుకు ఇంత చిన్న చూపు చూసే పరిస్థితులు తలేత్తుతున్నాయి . రాత్రి, పగలు తేడా లేకుండా నిరంతరం ప్రజలకు సేవలందిస్తూ అందుబాటులో ఉంటూ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని ఎదుర్కొంటూ నిటారుగా నిలబడి వృత్తి దర్మం కోసం పాటు పడేదే పోలీస్. ఉదయం నుండి రాత్రి పడుకొనే వరకు శాఖ పరమైన ఒత్తిడిలు, మరోవైపు రాజకీయ ఒత్తిడిలను తట్టుకోలేక లోన ఎన్ని బాధలున్న పైకి మాత్రం గంబీరంగా నటిస్తూ ఉద్యోగానికి న్యాయం చేసేది ఒక పోలీస్ మాత్రమే. పది మంచి పనులు చేసి ఒక్క తప్పు చేస్తే చాలు శాఖ పరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలి. మనసు విప్పి చెప్పుకొనే హక్కు లేదు. కనీసం యూనియన్ పరంగా మద్దతు దొరకదు. ముందు నోయ్యి వెనకాల గొయ్యిల తయారయ్యింది పరిస్థితి. ప్రతి రోజు ఎదో ఒక సమస్యల పై స్టేషన్ కు వచ్చి పోయే వారి అభిప్రాయాలు భిన్నంగా ఉంటున్నాయి. పని చేసి పెడితే ఈ అధికారి చాలా మంచివారు అంటారు. లేదంటే వారికీ నచ్చినట్టు బయట ప్రపంచంలో నిందలు వేస్తూ అధికారుల పరువు తీస్తుంటారు. కాదంటే రాజకీయ ఒత్తిడిలకు పూనుకొంటారు. ఇన్ని సమస్యల మధ్య సతమతమవుతూ తీవ్ర మానసికంగా ఒత్తిడికి గురి అవుతుంటారు. ఆరోగ్యపరంగా నష్ట పోతుంటారు. అదేంటో గాని రాష్ట వ్యాప్తంగా ఎన్నో శాఖ లు

2

## హైమాస్ లైట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్.

ఎల్లారెడ్డి, అక్టోబర్ 07, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి పట్టణంలోని హైమాస్ లైట్లను మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఎమ్మెల్యే మదన్మోహన్ సూచన మేరకు సోమవారం పరిశీలించారు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, గాంధీచౌక్, పెద్ద మసీద్, పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో గల హైమాస్ లైట్లను మరమ్మతులు చేయించడం జరుగుతుందని అన్నారు . ఆయన వెంట కాంగ్రెస్ నాయకలు ఉన్నారు.



### దుర్గామాత సేవలో మున్సిపల్ చైర్మన్

పట్టణంలోని దుర్గామాత మండపాల వద్ద మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాత మండపాల వద్ద ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు పట్టణ ప్రజలపై అమ్మవారి దీవెనలు ఉండాలని దుర్గామాతను వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, కౌన్సిలర్ జంగం నీలకంఠం, కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్, తిరుపతి, నునుగొండ శ్రీనివాస్, సుభాష్ అప్ప ఉన్నారు.



## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు.

మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 7

మాచారెడ్డి మండలంలోని ఇసాయిపేట గ్రామ సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న కొండారెడ్డి అనే వ్యక్తి విధులలో భాగంగా సింగిల్ ఫేస్ నుంచి త్రీ పేజీ లోకి కరెంటు చేంజ్ చేస్తుండగా అదే గ్రామానికి చెందిన కురుమ సంతోష్ అనే వ్యక్తి అక్రమంగా సబ్ స్టేషన్ లోకి ప్రవేశించి కరెంటు ఎందుకు పోయిందని బూతులు తిడుతూ కర్రతో ఇష్టం వచ్చినట్లుగా కొట్టి గాయపరిచి తన విధులకు ఆటంకం పరిచినాడని మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ దర్యాప్తు చేస్తున్నట్లు మాచారడ్డి ఎస్ఐ అనిల్ తెలిపారు.

# పోలీస్ శాఖ పై చిన్న చూపు ఏలా....

( మొదటి పేజీ తరువాయి )

ఉన్నాయి. కాని కేవలం పోలీస్ శాఖ తప్పిదాల పై మాత్రం అందరు ద ృష్టి పెట్టి తప్పులను భూతద్దంలో చూపెడుతుంటారు. ఇదిలావుండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 లో తెలంగాణ పోలీస్ శాఖ ఏర్పటైంది. సమాజంలో కలిసి పోయి పోలీస్ శాఖ పై నమ్మకాన్ని పెంపొందించుకోడానికి ఎన్నో కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరచగలిగింది. ఇందులో ముఖ్యంగా పోలీస్ కళజాత బ ృందం ద్వారా మూఢనమ్మకాలు, గల్ఫ్ బాధితుల పై జూదం, మట్కా, మద్యానికి బానిసలైన వారిని మార్చడం కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అంతేగాకుండా విద్యార్థులకు చదువు పట్ల అవగాహన కల్పిస్తూ తల్లిదండ్రులతో పాటు చదువు చెప్పిన గురువులను పూజించాలని సమాజం పట్ల అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాగలిగారు. నాటక రూపంలో కళ్ళకు కట్టినట్లు కళాజాత బ ృందం వారిచే జిల్లా పరిధిలోని మండల కేంద్రాలు, గ్రామాల్లోని ప్రజలను చైతన్య పరచడానికి నిరంతరం క ృషి చేస్తూనే ఉన్నారు. రాష్ట్రంలో సివిల్ పోలీస్ తో పాటు ఎక్సైజ్ పోలీస్, ఫైర్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్, పోలీస్ ఎస్కార్ట్ విభాగాలు ఉన్నాయి. వీటిలో ప్రధానంగా ప్రజలతో మమేకమవుతూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూముందుకు సాగుతూ ఎప్పుడు అప్రమత్తంగా ఉంటూ శాంతి భద్రతలు నిర్వహించేదే పోలీస్ శాఖ. ప్రతినిత్యం ప్రజల కోసం పనిచేసే పోలీస్ శాఖ పై చిన్న చూపు చూడకుండా సాధ్యమైతే సహకరించండి, కాని లేనిపోని అభాండాలు వేసి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తించకూడదని కొందరు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# బీసీల ఐక్యత రాగం... అధికారం దిశగా అడుగులు..

◆ బిసి గణన కోసం ఉద్యమం. ◆ ఆర్మూర్ లో చర్చలు జరిపిన రాష్ట్ర నాయకులు.





**ఆర్మూర్ ప్రతినిధి, అక్టోబర్ 7 సూర్య మేజర్ న్యూస్ :** అధికారమే లక్ష్యంగా బడుగు బలహీన వర్గాలను ఏకతాటిపైకి తీసుకురావడానికి క ృషి జరుగుతోంది. బీసీల ఐక్యత రాగం నినాదంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలను ఏకతాటిపైకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. అధికారం సంపాదించడం కోసం అణగారిన వర్గాలు ఉద్యమ దిశగా కదలడానికి సిద్ధ పడుతున్నారు. బీసీ గణన చేపడితే తమకు న్యాయం జరుగుతుందని పేర్కొంటున్నారు. ఈ విషయమై ప్రభుత్వాలపై ఉద్యమం చేయడం కోసం సిద్ధంగా ఉండాలని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. దీనిలో భాగంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేక పోతుల నరేందర్ గౌడ్ తో పాటు రాష్ట్ర స్థాయి నాయకులు సోమవారం ఆర్మూర్ లో పర్యటించారు. ఆర్మూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మోత్కూరి లింగాగౌడ్ ఆధ్వర్యంలో బీసీ నాయకులు సమావేశమయ్యారు. బిసి ఉద్యమ నాయకుడు ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్ గౌడ్ సమక్షంలో పలువురు నేతలు చర్చలు జరిపారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు విజయం సాధించే విధంగా సిద్ధ పడేందుకు ప్రణాళికను రూపొందించాలని ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. ఉద్యమాలకు అడ్డగా నిలిచిన ఆర్మూర్ ప్రాంతం నుండి ప్రారంభించడానికి కసరత్తు చేస్తున్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ప్రస్తుత పరిస్థితులపై అధ్యయనం చేశారు. బీసీ గణన చేపట్టే విధంగా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి సిద్ధంగా ఉండాలని వక్తలు పిలుపునిచ్చారు. ఐకమత్యంతో ఉంటే దీనిని అయినా సాధించవచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్, తెలంగాణ బిసి సంక్షేమ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బగోని అశోక్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరి గాని బిక్షపతి గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర శ్రీహరి గౌడ్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో మోహన్ దాస్, పుష్పాకర్, వేముల ప్రకాష్, భోజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**రెంజల్, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 07 :** మండలంలో వరి కోతలు ప్రారంభం కావడంతో ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టి నాగన్న అన్నారు. రెంజల్ మండల తాహసిల్దార్ కార్యాలయం సోమవారం ఎదుట ధర్నా నిర్వహించి తాహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండలం లోని రైతులు వరి కోతలను ప్రారంభం చేశారని, వరి ధాన్యాన్ని దళారులకు అమ్ముకుండా ఉండేందుకై, ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను



ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులు పంటలు పండించేందుకు పెట్టుబడి భారీ ఎత్తున పెరగడం జరిగిందని, వారికి మద్దతు ధరను సుమారు 3,500 రూపాయలను ప్రభుత్వం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. మండలంలోని సొసైటీ మరియు ఐకెపి కేంద్రాల ద్వారా కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు ఒడ్డెన్న, పెదులు, రాజేశ్వర్, గోపాల్, సుదర్శన్, పోశెట్టి, రవి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్

**నిజామాబాద్, అక్టోబర్ 7, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.



ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, అగ్నిమాపక శాఖ అధికారి నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.

# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**లింగంపేట్, అక్టోబర్ 07, సూర్య మేజర్ న్యూస్**

లింగంపేట్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్ కుటుంబాన్ని ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ సోమవారం పరామర్శించారు. దశరథ్ నాయక్ వాళ్ళ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముంబాజిపేట్ తాండకు వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.



వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్, టీపీసీసీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయోద్దిన, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా కోయ సాంబశివరావు జన్మదిన వేడుకలు.

**ఎడపల్లి, అక్టోబర్ 7, సూర్య మేజర్ న్యూస్**

ఎడపల్లి శివాజీ విగ్రహ దాత, బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ సంఘ సేవకులు,కరడు గట్టిన హిందుత్వవాది, కోయ సాంబశివరావు జన్మదినం సందర్భంగా సోమవారం బిజెపి సీనియర్ నాయకులు కందగట్ల రాంచందర్ (అన్నాసేట్) నేతృత్వంలో నర్సాపూర్ దివ్య సంజీవని హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మిఠాయిలు పంపిణీ చేయడం



జరిగింది. ఎడపల్లి మండల కేంద్రంలో మహా చండి అలంకారం రోజున కాళికా మాత ఆలయం వద్ద కందగట్ల సువర?, కందగట్ల అంబయ్య సేట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బిజెపి సీనియర్ నాయకులు కందగట్ల రాంచందర్ మాట్లాడుతూ., ఆ భగవంతుడు ఆయనకు అష్ట ఆరోగ్యాలు ప్రసాదించి, నిండు నూరేళ్ళ జీవించాలని భగవంతుని వేడుకున్నారు. మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు నాయిని లక్ష్మణ్ గౌడ్, శివచైతన్య, బూత్ అధ్యక్షులు ద్యాకం సాయిరెడ్డి,నాయకులు ప్యాట గంగాధర్, మల్లెపూల నర్సింగ్, తడుగు రాకేష్ రెడ్డి, సిరిశెట్టి రోహిత్, అనిరుధ్ గౌడ్, ఊరెడి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ చైర్మన్ కలిసిన నాయకులు

**రెంజల్, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 07 :** నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికైనటువంటి అంతిరెడ్డి రాజిరెడ్డి ని రెంజల్ మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాని అందజేసి అభినందనలు తెలిపారు. సోమవారం నిజామాబాదులోని ఆయన నివాస గ ృహంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ను మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి,



కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు సాయ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకులు సాయిబాబా గౌడ్ లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి అభినందనల తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులను పొందాలన్నారు. కలిసిన వారిలో శంకర్ తదితరులు ఉన్నారు.

# త్వరలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం...

## కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 07, సూర్య మేజర్ న్యూస్ :** నాగిరెడ్డిపేట మండలంలో ధాన్యం కొనుగోలు చేయుటకు సర్వం సిద్ధం చేశామని త్వరలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు సోమవారం నాగిరెడ్డిపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు రామచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విట్టల్ రెడ్డి,విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది ప్రతిపక్ష నాయకులు కొనుగోలు కేంద్రం ఏర్పాటులో జాప్యం జరుగుతుందని వర్షం కురిసి ధాన్యం తడిసిపోతుందని మొసలి కన్నీరు కారుస్తూ లేనిపోని నిరాధారా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. వరి



కోతలు ఇప్పుడిప్పుడే ప్రారంభమయ్యాయని కొనుగోలు కేంద్రాలకు దాన్యం కొంతమంది మాత్రమే తీసు కువచ్చారని ఆ ధాన్యం ఆరబెట్టడానికి సమయం పడుతుందని అది ఏమి గమనించకుండా లేనిపోని మాటలు చెబుతూ రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారూ. దాన్యం కోనుగోలు కేంద్రాలలో ధాన్యం నింపడానికి అవసరమైన గన్ని బ్యాగ్స్ తెప్పించామని తెలిపారు. ఇవేమీ తెలియకుండా రైతులను తప్పుదోవ పట్టిస్తు కాంగ్రెస్ పార్టీ పై లేనిపోని మాటలు చెబుతూ కాంగ్రెస్ పార్టీ పై రుద్దడం సరైంది కాదని నిజాలు తెలుసుకొని మాట్లాడాలని హితవుపలికారు. ప్రతి సంవత్సరం దసరా ,దీపావళి తరవాతనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. గత సంవత్సరం పూర్తి ధాన్యం తో పాటు తడిసిన దాన్యం కూడా కొనుగోలు చేసి 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమచేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనిదని గుర్తుచేశారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రెండు రకాల కల్లాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. సన్నరకం మరియు దొడ్డ రకం వడ్లకు వేర్వేరుగా కల్లాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేయనున్నట్టు తెలిపారు. రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే ఉండాలని అభివృద్ధిలో రాజకీయాలు తగవని హితవుపలికారు. నాగిరెడ్డిపేట్ మండల రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని జాగ్రత్తలు ఎమ్మెల్యే గారు తీసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబ లాంటిదని అందరూ సమిష్టిగా ఉండి అభివ ృద్ధి కోసం తాపత్రయం పడతారని అన్నారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతుల రుణమాఫీ 32వేల కోట్లు చేయాల్సి ఉ ండగా18వేల కోట్లు రుణాలు మాఫీ చేశారని టెక్నికల్ ప్రాబ్లమ్ వల్ల రుణమాఫీ లో జాప్యం జరుగుతోంది. త్వరలో దీనికి పరిష్కారం లభిస్తుందని అందరికి రుణమాఫీ చేస్తామని వ్యవసాయ మంత్రి స్పష్టం చేశారని గుర్తు చేశారు. భారత్ దేశంలో ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కేవలం తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే సాధ్యమైందని అన్నారు. ఇకనైనా కొందరు ప్రతిపక్ష నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడకుండా ఉ ండాలని కేవలం సూచనలు సలహాలు ఇవ్వాలని అభివ ృద్ధి కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రా రెడ్డి, విట'ల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గంగారెడ్డి, నర్సింహారెడ్డి, దివిటి కిష్టయ్య, సంజీవులు, నీలసిద్దిరాములు, నారాయణరెడ్డి, ఫారూఖ్, తదితరులు పాల్గొన్నారు.

# కమ్మర్పల్లి మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు పాలకవర్గ ప్రమాణ స్వీకరణ

**కమ్మర్పల్లి, అక్టోబర్ 07, సూర్య మేజర్ న్యూస్**





కమ్మర్పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నాగపూర్ గ్రామానికి చెందిన పాలేపు నర్సయ్య వైస్ చైర్మన్ కమ్మర్పల్లి సుంకెట బుచ్చయ్య మరియు పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకరణ కార్యక్రమం సోమవారం రోజున చేశారు. స్థానిక లలిత గార్డెన్ ఫంక్షన్ హాల్లో ప్రమాణ స్వీకారం కార్యక్రమం మధ్యాహ్నం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ ఒక కుటుంబం లాగా కలిసి మెలిసి ఉండాలని పదవులు రాని వాళ్ళు ఎవరు కూడా ఏ చింత పెట్టుకోకుండా పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తలకు మంచి గుర్తింపు తప్పకుండా లభిస్తుందని హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తన శాఖ చైర్మన్ అవినాష్ రెడ్డి, ఖనిజాభివ ృద్ధి చైర్మన్ ఈరవత్రి అనిల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానల మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకెట రవి, అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఇతర గ్రామాల కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 7, సూర్య మేజర్ న్యూస్**


ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం చండీ దేవి రూపం లో దర్శనం ఇచ్చిన అమ్మ వారిని ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్ ప్రత్యేక పూజ ల్లో పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలో మూడవ వార్డులో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద సీతారామ కళ్యాణ మహ త్సవాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొని తీర్థ ప్రసాదాలు అందు కున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆది మూలం సతీష్ కుమార్ గుప్తా, సొసైటీ అధ్యక్షులు ఎగుల నర్సింలు, పటేల్ సాయిలు, మునిసిపల్ కౌన్సిలర్ ఎరుకల సాయిలు, నాగం రాజయ్య, డాక్టర్ మారుతి రావు, దుర్గారెడ్డి, బబ్లూ, నాగం సురేందర్, భర్కత్, దేవదాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# నవదుర్గ సేవాసమితి కుంకుమ పూజలు.

**రాజంపేట, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 7**

రాజంపేట మండల కేంద్రంలో నవదుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. దుర్గా దేవి ఆశీస్సులతో సుభిక్షంగా సుఖ సంతోషాలతో జీవించాలని, చెడుపై మంచి విజయం సాధించడానికి దేవీ నవరాత్రులు జరుపుకుం టారని నవదుర్గ సేవాసమితి వారు తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజున గణపతి పూజ, పుణ్య వచనం, పంచ గవ్య



ప్రాసన, అంకురార్పణ, అష్టదిక్పాలకుల స్థాపన, షోడశ గౌరీ సప్తమాతృక పూజ, కలశ స్థాపన, నవగ్రహా పూజ, అఖండ దీపారాధ నతో దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభ మయ్యాయి. నవరాత్రి వేడుకల్లో భాగంగా తొలిరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవిగా, రెండవ రోజు గాయత్రి దేవిగా, మూడవరోజు లలితా దేవి, నాల్గవ రోజు అన్నపూర? దేవిగా, ఐదవ రోజు చండీ మాతగా దర్శనమిచ్చారు. గురువారం అమ్మవారి ప్రతిష'పన, శుక్రవారం కౌమారిపూజలు, శనివారం హెూమం, ఆదివారం సుహాసిని పూజలు, సోమవారం కుంకుమ పూజలు, అన్న ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భవాని మాలాదారులతో పాటు భక్తులు తరలివచ్చి దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు.

# ప్రజావాణికి 84 ఫిర్యాదులు

**నిజామాబాద్ బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 07**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీక ృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 84 దరఖాస్తులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

# జిల్లాలో గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలి..

## చైర్మన్ కు సన్మానాల వెల్లువ





**బిక్కనూర్, అక్టోబర్ 07, సూర్య మేజర్ న్యూస్** : జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమితులైన మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి కి జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు అఖిలపక్ష నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. సోమవారం ఉదయం నుండి రాత్రి వరకు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన నాయకులతో రామేశ్వర్ పల్లి లోని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి నివాసం కిటకిటలాడింది. ఈ సందరరేగా వచ్చిన నాయకులు మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయాలను ఆధునికరించి అభివ ృద్ధి చేయాలని, గ్రంథాలయాలు లేని చోట నూతన గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందరరేగా చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను సందర్శించి సమస్యలు తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని చెప్పారు. చంద్రకాంత్ రెడ్డి ని సన్మానించిన వారిలో జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు నర్సింలు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, పార్టీ సీనియర్ నాయకులు వెంకన్నగారి బాగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్, గాల్ రెడ్డి, నరసింహారెడ్డి, చేపూరి రాజు, అంకం రాజు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, పార్టీ సానుభూతిపరులు, వ్యాపారస్తులు అఖిలపక్ష నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

# స్వాతిక కృషి అభినందనీయం

**మోర్తాడ్, అక్టోబర్ 7, సూర్య మేజర్ న్యూస్.**

క్రీడల్లో రానిస్తూ మంచి ప్రతిభ కనబరుస్తూ ఎన్ సి సి నేషనల్ క్యాంపు తొ పాటు నిర్వహించిన అనేక క్యాంపుల్లో ఫైరింగ్ విభాగం లో ' మెడల్ ' సాధించడం సుధనావేణి స్వాతిక క ృషి అభినందనీయమని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో సోమవారం ఎర్గట్లకు చెందిన సుధానవేణి స్వాతికకు షాల్వా కప్పి సన్మానించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ పురుషులకు ఏ మాత్రం తగ్గకుండా క్రీడల్లో మహిళలు రాణించడం ఎంతో సంతోషాకరమైన విషయమన్నారు. క్రీడాకారులకు క ృషి, పట్టుదల ఉంటేనే క్రీడల్లో రానిస్తారన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రుల నుండి ప్రారంభమై పాఠశాల ఉ




పాధ్యాయులతో పాటు ప్రభుత్వాలు సైతం క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి కూడా జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, ప్రపంచ స్థాయి క్రీడల్లో రాణించి వారు ప్రతిభ కనబరుస్తున్నారంటే క్రీడాకారుల క ృషి, శ్రమ, ఎంతో ఉందన్నారు. వారు పెట్టుకున్న ఆశయం కోసం ఎంతో కష్టపడతారన్నారు. చదువుతో పాటు ప్రతి విద్యార్థికి క్రీడాలు కూడా ముఖ్యమన్నారు. చదువు జ్ఞానాన్ని పెంపొందిస్తే క్రీడలు శరీర దారుడ్యాన్ని, మానసికమైన ధైర్యాన్ని స్తుందన్నారు. సరియైన అవకాశాలు, ఆర్థిక పరమైన ఇబ్బందులు లేకుండా క్రీడాకారులను ప్రోత్సహిస్తే ఇలాంటి మెడల్స్ మన రాష్ట్రానికి తెచ్చిపెట్టే సత్తా, ధైర్యం పట్టుదల పెరుగుతోందన్నారు. ప్రతి ఒక్కరు విద్యార్థులను క్రీడల పట్ల ప్రోత్సహించినట్లయితే మన దేశానికి మంచి పేరు ప్రఖ్యతలు తెచ్చి పెట్టె అవకాశాలు ఉన్నాయన్నారు. మునుముందు ఇలాంటి మెడల్స్ సాధించాలని, ఎంతో ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షిస్తూ స్వాతిక ను సునీల్ కుమార్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లింగంపేటలో దుర్గామాతకు ఘనంగా పల్లకిసేవా

**లింగంపేట్, అక్టోబర్ 07, సూర్య మేజర్ న్యూస్**



లింగంపేట్ మండల కేంద్రంలోని దుర్గామాత సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం దుర్గామాత పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎల్లమ్మ టెంపుల్ నుండి దుర్గామాతను మాలధార స్వాములు, ఉత్సవ కమిటీ సభ్యులు దుర్గామాతకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి పల్లకి సేవను గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేణు గౌడ్, రాజేష్ గౌడ్, వినోద్, కేశవ్, సందీప్, ఉమేష్, సురేష్,శేషి, ప్రసాద్ దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ముస్తఫాపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నర్సింగ్ ఆనంద్ స్వామిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.

**ఎడపల్లి, అక్టోబర్ 7, సూర్య మేజర్ న్యూస్**



ఎడపల్లి మండల కేంద్రంలో జమామియా మసీద్ ఆవరణలో ముస్లిం మైనారిటీలు చేరుకొని మహమ్మద్ ముస్తఫా పై నర్సింగ్ ఆనంద్ స్వామి చేసిన అనుచిత వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండించారు. ఈ సందరరేగా సోమవారం ముస్లిం మైనార్టీలు జమామియా మసీద్ నుండి ర్యాలీ నిర్వహిస్తూ ఎడపల్లి పోలీస్ స్టేషన్ కు చేరుకొని, నర్సింగ్ ఆనంద్ స్వామి పై చర్యలు తీసుకోవాల్సిందిగా ముస్లిం మైనారిటీలు రూరల్ సీఐ విజయబాబు, ఎస్సై వంశీకృష? రెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మెహబూబ్, అన్వర్,ముస్తాక్, ఎజాజ్, సిద్ధిక్, తదితరులున్నారు.

# అన్న ప్రసాదం కోసం ప్లేట్ల అందజేత

**రెంజల్, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 07**



మీకోసం మేము సేవా సంస్థ వ్యవస్థాపకుడు రఘుపతి లక్ష్మయ్య ఆధ్వర్యంలో అన్న ప్రసాద ప్లేట్లను అందజేశారు. ఏడ పల్లి మండలంలోని పోచారం గ్రామంలో గ్రామ అభివ ృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రతినెల మొదటి సోమవారం శివాలయం వద్ద మరియు ప్రతి నెల రెండవ శనివారం రామాలయం వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో భాగంగా భోజనం చేసేందుకు ప్లేట్లను మీకోసం మేము సేవా సంస్థ వారు స్వఛరేదంగా ముందుకు వచ్చి ప్లేట్లను గ్రామ అభివ ృద్ధి కమిటీ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివ ృద్ధి కమిటీ చైర్మన్ అంజని కుమార్, మీకోసం మేము సేవ సంస్థ నిర్వాహకులు మహేష్, గంగాధర్ పోచారం గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# చిన్నపిల్లలలో పోషక లోపం ఏర్పడకుండా చూడాలి

**బిక్కనూర్, అక్టోబర్ 7, సూర్య మెజార్ న్యూస్**

ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో పోషక లోపం లేకుండా అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తప్పకుండా పిల్లలకు అందించాలని వైద్యులు సూచించారు. సోమవారం మండలంలోని ఇసన్నపల్లిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పోషక లోపం ఉన్న పిల్లలను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందరరేగా పిల్లల తల్లిదండ్రులకు పోషక విలువలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాధన, ఎమ్ ఎల్ హెచ్ పి లు ప్రశాంత్, యాద గౌడ్, ఏఎన్ఎం యశోద, ఆశా కార్యకర్తలు శారదా, మంజుల, అంగన్వాడి టీచర్ సునీత విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉన్నారు.



## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఘనంగా కుంకుమ పూజలు

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 07



కామారెడ్డి పట్టణం దేవునిపల్లి స్వప్నలోక్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. దుర్గా దేవి ఆశీస్సులతో స్వప్నలోక్ కాలనీ సుభిక్షంగా ఉండాలని కాలనీ వాసులు సుఖసంతోషాలతో జీవించాలని, చెడుపై మంచి విజయం సాధించడానికి దేవీ నవరాత్రులు జరుపుకుంటారని ఆలయ కమిటీ వారు తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజున గణపతి పూజ, పుణ్య వచనం, పంచ గవ్య ప్రాసన, అంకురార్పణ, అష్టదిక్పాలకుల స్థాపన, షోడశ గౌరీ సప్తమాతృక పూజ, కలశ స్థాపన, నవగ్రహ పూజ, అఖండ దీపారాధనతో దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. నవరాత్రి వేడుకల్లో భాగంగా తొలిరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవిగా, రెండవ రోజు గాయత్రి దేవిగా, మూడవరోజు లలితా దేవి, నాల్గవ రోజు అన్నపూర్ణ దేవిగా, ఐదవ రోజు చండీ మాతగా దర్శనమిచ్చారు. గురువారం అమ్మవారి ప్రతిష్ఠాపన, శుక్రవారం కౌమారిపూజలు, శనివారం హోమం, ఆదివారం సుహాసిని పూజలు, సోమవారం కుంకుమ పూజలు, అన్న ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భవాని మాలాదారులతో పాటు భక్తులు తరలివచ్చి దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వప్నలోక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడకల గోవర్ధన్, నీలం రమేష్, మచ్చ నాగరాజు, ధర్మ మురళి, అశోక్ రెడ్డి, లింగం స్వాములు, పసులాది రాజు, ప్రశాంత్, పడిగల రాములు, వాంఖరే అశోక్, రజనీకాంత్ రెడ్డి, భక్తులు, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక చైర్మన్ గా ఎన్నికైన పద్మ శ్రీకాంత్ కు సన్మానం చేసిన యెల్లారెడ్డి టీఎన్జీవోస్ యూనిట్ ఉద్యోగులు.

ఎల్లారెడ్డి, అక్టోబర్ 7, సూర్య మేజర్ న్యూస్





నూతనంగా ఎన్నికైనా యెల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కు సోమవారం టీఎన్జీవోస్ యూనిట్ ఉద్యోగులు తమ అధ్యక్షుడు లచ్చి గారి మహిపాల్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి పూల బోకే ను అందజేసారు. అనంతరం ఐ సి.డి.యస్ ఉద్యోగులు మునిసిపల్ ఉద్యోగుల టీఎన్జీవోస్, ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం ను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ శ్రీహరిరాజు టీఎన్జీవోస్ కార్యదర్శి వరాల శరన్ కుమార్, ఉపాధ్యక్షురాలు వసంతలక్ష్మి, జాయింట్ సెక్రెటరీలు స్వాతి, జాయింట్ సెక్రటరీ రాజగౌడ్, అరుణ్, ముకీదు, రవి, నర్సింలు, మునిసిపల్ కౌన్సిలర్లు. ఐ. సి.డి.యస్ ,తో పాటు మునిసిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 07





మండలంలోని రెంజల్, సాటపూర్, బోర్గం తాడిబిలోలీ గ్రామాలలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణలో ప్రజలు బతుకమ్మను తమ ఇంటి ఆడపడుచుగా భావిస్తారు. బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రంలో అశ్వయుజ మాస పాడ్యమి నుండి తొమ్మిది రోజులపాటు సంబరాలను జరుపుకుంటారు. ప్రకృతిలో లభించినటువంటి గునుక పువ్వు, తంగేడు పువ్వు, బంతి పువ్వుల లతోపాటు తీరక్క పువ్వులతో బతుకమ్మను తయారుచేస్తారు. గౌరమ్మను గౌరవించే నివాళి, స్త్రీత్వం యొక్క స్వాభావిక శక్తి, అందం మరియు దైవత్వానికి ప్రతీక కొలుస్తారు. తెలంగాణ జీవితం, ప్రకృతి, సాంస్కృతిక ప్రాముఖ్యతను తెలియజేసే పండుగ బతుకమ్మ పండుగ అంటారు. బతుకమ్మలను మహిళలు, యువతులు, చిన్నారులు ఆటపాటలతో కార్యక్రమాలను చేపట్టి, గ్రామ శివారులలోని కాలువలలో మరియు చెరువులలో నిమజ్జనాన్ని చేస్తారు. బతుకమ్మలను సుందరంగా ముస్తాబు చేసిన వారికి రెంజల్ గ్రామ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఐదు ఉత్తమ బతుకమ్మలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువతులు, చిన్నారులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం కొరకు కృషి చేస్తా : నూతన చైర్మన్ ముప్పా గంగారెడ్డి

నిజామాబాద్, అక్టోబర్ 7, సూర్య మేజర్ న్యూస్



రైతుల సంక్షేమం కోసమే కృషి చేస్తానని నూతన చైర్మన్ ముప్పా గంగారెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. మార్కెట్ చైర్మన్‌గా ముప్పా గంగారెడ్డి, వైస్ చైర్మన్‌గా జంగిటి రాంచందర్ పాటు డైరెక్టర్లతో మార్కెట్ కమిటీ ఏడీఎం గంగామణి ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు బోధన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేలు పి. సుదర్శన్‌రెడ్డి, ఆర్. భూపతిరెడ్డిలు మార్కెట్ చైర్మన్ చాంబర్‌లో ముప్పా గంగారెడ్డిను కుర్చీలో కుర్చోబెట్టారు. అనంతరం శ్రద్ధనంద్ గంజ్‌లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముప్పా గంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోనే అతిపెద్ద మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారన్నారు. నాపై ఉంచిన నమ్మకాన్ని మార్కెట్ కమిటిని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలబెడుతానని అన్నారు. మార్కెట్ యార్డులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అన్ని పరిష్కరిస్తానని తెలిపారు. ఎమ్మెల్యేల సలహాలు, సూచనలతో ముందుకెళ్తామని, గంజ్‌కు సంబంధించి ప్రతిఒక్కరిని సమన్వయం చేసుకుంటూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. త్వరలో మార్కెట్ కమిటి రైతుల కొరకు క్యాంటిన్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూకిరణ్, డీసీసీ అధ్యక్షుడు మనాల మోహన్‌రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, పిసిసి కార్యదర్శి గడుగు గంగాధర్, సీనియర్ నాయకులు రత్నాకర్, జావీద్ అక్రమ్, వివిధ మండలాల రైతులు, గంజ్ వ్యాపారులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో బిజెపి ఫిర్యాదు



బిక్కనూర్, అక్టోబర్ 7 సూర్య మేజర్ న్యూస్: మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సమస్యల పత్రాలను ఎమ్మార్వో శివప్రసాద్ కు మండల బిజెపి నాయకులు అందజేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పరి రమేష్, ఉపాధ్యక్షులు అరిగె నర్సింలు, నాగార్జున నరేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, విలాస్ రెడ్డి, రాఘవరెడ్డి, సందీప్ తదితరులు ఉన్నారు.

## బీజేపీ తోనే బీసీ లకు రాజ్యాధికారం బీసీలందరూ బిజెపి సభ్యత్వం తీసుకోవాలి

### బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 07 : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఓ బి సి మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ ఓ బి సి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకుబిజెపి తోనే రాజ్యాధికారం దక్కుతుందనిఅయన అన్నారు. బిజెపి సభ్యత్వం తీసుకోవాలనిఅయన కోరారు. ఒక బీసీని ప్రధానిని చేసే అర్హత బీజేపీకే ఉందని ఆయన తెలిపారు. పట్టణంలోని స్థానిక కొత్త బస్ స్టాండ్ వద్ద ఓ బి సి ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం బీజేపీ పక్క బీసీ ల పార్టీ అని ఒక బీసీ నీ ప్రధానిని చేసిన ఘనత బీజేపీ కి దక్కుతుందనీ అన్నారు. బీసీ లు బీజేపీ సబుత్వం తీసుకోవాలి విజ్ఞప్తి చేశారు. బీజేపీ తోనే బీసీ లకు రాజ్యాధికారం దక్కుతుందని అన్నారు.